## ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేత

కొండపాక (ప్రజాదర్బార్) మార్చ్ 24 : సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని లకుడారం గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయం అసంపూర్తిగా ఉండటంతో నిధులు మంజూరు చేయాలని, అలాగే ప్రతి సంవత్సరం లకుడారం గ్రామంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి టీటీడీ ద్వారా సీతారామచంద్రస్వామి పంచలోహ విగ్రహాలు ఇప్పించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును మాజీ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల ఫోరం కార్యనిర్వాహణ రాష్ట్ర అధ్యక్షులు దేవి రవీందర్ మంగళవారం కలిసి వినపత్రం అందజేశారు.


# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
బుధవారం,మార్చి,25,2026 పేజీలు : 8


# భవిష్యత్తు రాజకీయ ఎదుగుదలకు ఒక బలమైన పునాదిగా సర్పంచుల పాలన సమర్థవంతంగా కొనసాగాలి



## జిల్లా కలెక్టర్ బాదావత్తు సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజాదర్బార్) నాగర్ కర్నూల్ జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులుగ్రామ స్థాయి పాలనలో సర్పంచ్ పాత్రను బలోపేతం చేస్తేనే భవిష్యత్ లో శక్తివంతమైన రాజకీయ నాయకత్వం ఏర్పడుతుందని ,గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్లు ముందుండి నాయకత్వం వహిం చాలని,గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా తమ వ్యక్తిగత గౌరవాన్ని కూడా పెంపొందించుకోవాలని నూతన సర్పంచ్లకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.కొల్లాపూర్ డివిజన్ పరిధిలోని 72 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన 4వ విడత శిక్షణా తరగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశస్థాయిలో ప్రధానమంత్రి, రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ లకు ఏలాంటి బాధ్యతలు ఉంటాయో, ఆ విధమైన బాధ్యతగా వ్యవహరించేలా గ్రామస్థాయిలో సర్పంచులను నేరుగా ప్రజలే ఎన్నుకునే విధంగా రాజ్యాంగం ఈ అవకాశాలను కల్పించిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు సర్పంచులు ఎలాంటి రాజకీయ పార్టీలకు తావు ఇవ్వకుండా తమ పరిపాలనను ప్రతి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేలా ఉండాలని, నేడు సర్పంచుల స్థాయిలో వచ్చే గౌరవం మర్యాదలతో రానున్న వ్యక్తిగత రాజకీయంఅభ్యున్నతికిదోహదపడతాయని, మహిళా సర్పంచుల స్థానాల్లో కుటుంబ సభ్యుల జోక్యం కల్పించకుండా మహిళా సర్పంచులు తమ నాయకత్వ పటిమలను పెంపొందించుకోవాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు.గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగాపనిచేయాలని ,గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించి గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ మాట్లా డుతూ ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని గ్రామాల పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అదనపు కలెక్టర్ సూచించారు. 4 విడతలో కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 72 మంది నూతన సర్పంచ్లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జీవి శ్యాంప్రసాద్ లాల్, అమరేందర్,డిపిఓ శ్రీరాములు, డి.ఎల్.పి.ఓలు, ఎంపీడీవోలు, నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యమహా మ్యూజిక్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎ.ఆర్.రెహ్మాన్

హైదరాబాద్, మార్చి 24 (ప్రజా దర్బార్) : యమహా మ్యూజిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, అకాడమీ అవార్డు విజేత, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన సంగీత దిగ్గజం ఎ.ఆర్. రెహ్మాన్ ను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు యమహా మ్యూజిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యమమోటో టకేటోషి మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూభారత దేశంలో సంగీత సంస్కృతిని అభివృద్ధి చేయాలనే యమహా మ్యూజిక్ ఇండియా సంకల్పానికి అనుగుణంగా ఉందన్నారు. మ్యూజిక్ ఇండియా యొక్క దీర్ఘకాలిక కట్టుబాటుకు ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలుస్తుందని తెలిపారు. సంగీతం యమహా తత్వానికి కేంద్ర బిందువుగా ఉంటుందని అన్నారు. భారత దేశం యొక్క సమృద్ధమైన సం గీత వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొం దాలని అన్నారు. తమ 'మేడ్ ఇన్ ఇండియా' కార్యక్రమం, ఎ.ఆర్. రెహ్మాన్ తో తమ భాగస్వామ్యం ద్వారా, సంగీతకారులను ప్రేరేపించడం, దేశ వ్యాప్తంగా వ్యవస్థీకృత సంగీత విద్యను విస్తరించడమే తమ లక్ష్యం అన్నారు.



## ఈ నెల 30,31న 3 వ తరగతి విద్యార్థుల

# అధ్యయన సామర్థ్య సర్వే: డీఈఓ సిద్ధార్థ రెడ్డి

ములుగు, మార్చి 24(ప్రజాదర్బార్): ములుగు జిల్లాలో 3 వ తరగతి విద్యార్థుల అధ్యయన సామర్థ్య సర్వే ఈ నెల 30, 31 తేదీలలో నిర్వహిస్తామని డీఈఓ సిద్ధార్థ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేకు ముందుగా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడిందనీ, దీని ద్వారా విద్యార్థుల భాషా నైపుణ్యం, గణిత సామర్థ్యం పెంపొందించడమే లక్ష్యం అని అన్నారు.గత ఏడాది సర్వేలో ములుగు జిల్లా విద్యార్థులు సాధించిన సగటు ఫలితాలు: భాషా నైపుణ్యం 53 శాతం,గణిత సామర్థ్యం 51 శాతం,ఇవి జాతీయ సగటు (64 శాతం భాష, 60 శాతం గణితం) రాష్ట్ర సగటు (53 శాతం భాష, 51 శాతం గణితం) కంటే తక్కువగా ఉన్నాయన్నారు.అందువల్ల జిల్లా విద్యా శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఉపాధ్యాయుల శిక్షణ, పాఠశాల స్థాయి పర్యవేక్షణ, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి కృషి చేస్తోందన్నారు.దీనికోసం ములుగు జిల్లాలలోని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ సర్వే విజయవంతం కావడానికి సహకరించాలని వారు తెలిపారు.



## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బెజ్జంకి,మార్చి 24(ప్రజాదర్బార్):మండల కేంద్రంలోని విలాసాగరం అరుణ,మండలంలోని దాచారం గ్రామానికి చెందిన దయ్యాల జితేందర్ లు ఇటీవల కాలంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఆయన వెంట పరామర్శించిన వారిలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్,సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,కనగండ్ల తిరుపతి,ఉప సర్పంచ్ లు దీటి బాల నర్సు,దూమాల మహేష్,సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,మాజీ పాక్స్ వైస్ చైర్మన్ బండి



రమేష్,వార్డు సభ్యులు తిప్పారపు మహేష్,నాయకులు ఘనపురం తిరుపతి,దయ్యాల నరేష్,గజ్జెల రాజు,వడ్లకొండ శ్రీనివాస్,ఏనుగుల ఆయిలయ్య, దయ్యాల బీరయ్య,తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబం అప్పన్న హస్తం కోసం ఎదురుచూపులు

ఆర్మూర్ మార్చ్ 24:( ప్రజాదర్బార్ ) : ఆర్మూర్ పట్టణానికి చెందిన మహిళ హైదరాబాద్ లోని యశోద ఆస్ప త్రిలో చికిత్స పొందుతోంది. వెంటనే ఆమె కు సర్జరీ చేయాలని, అందుకు రూ.25 లక్షల వర కు అవసరం అవుతాయంటూ వైద్యులు పేర్కొనడం తో నిరుపేదలైన బాధితురాలి కుటుంబం ఆం దోళన వ్యక్తం చేస్తోంది. దాతలు స్పందించి, సహాయం అందించాలని వారు వేడుకుంటున్నా రు. వివరాలు ఇలా.. ఆర్మూర్లోని రాజారాం నగర్ కు చెందిన మాదాస్తు హేమలతకు భర్త జగన్, కుమారుడు, కూతురు ఉన్నారు. ఉగాది పర్వదినం రోజు హేమలత తలనొప్పితో ఇంటి ఆవరణలో పడిపోయింది. వెంటనే ఆ కుటుంబ సభ్యులు ఆర్మూర్ లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరీ క్షించి ఆమె తలలోని మూడు నరాలలో బ్లడ్ క్లాట్ అవుతుందని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. దీంతో హేమలతను సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో శుక్రవారం రాత్రి జాయిన్ చేశారు. వైద్యులు పరీక్షించి వెంటనే బ్రెయిన్ సర్జరీ చేయాలని, సుమారు రూ.25 లక్షల వరకు ఖర్చు అవు తుందని తెలిపారు. దీంతో ఆ నిరుపేద కుటుం బం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. ఆర్థిక సాయం చేయాలంటూ దాతల కోసం బాధిత కుటుంబీకులు ఎదురుచూస్తు న్నారు. సహాయం చేయదలచిన వారు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అకౌంట్ నంబర్:



05122320000771 డబ్బులు పంపవచ్చు లేదా 8074755223 నంబరు ఫోన్ పే చేయాలని బాధిత కుటుంబీకులు వేడుకుంటున్నారు.

## ఉత్సాహంగా స్వయం పరిపాలన దినోత్సవం

నెల్లికుదురు(ప్రజాదర్బార్)24మార్చి: మండల పరిధిలోని సీతారాంపురం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం అట్టహాసంగా జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా అవతారమెత్తి సహచర విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా వర్షిక, ఉపాధ్యాయులుగా రిచిత్, వైష్ణవి, వరుణ్ తేజ్, యశ్వంత్, లావణ్య అత్యంత ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి రాందాస్ పాల్గొని బోధనలో రాణించిన పిల్లలకు బహుమతులు అందజేసి



అభినందించారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉప్పలయ్య, కుమార్, రవీందర్, మధు, ప్రశాంత్, గ్రామ ప్రతినిధి నవీన్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్త, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆవిష్కరణ ఎప్పుడు



చౌదరిగూడ 24 మార్చి (ప్రజాదర్బార్):- మండల బిఆర్ఎస్ నాయకులకు ముందస్తు సమాచారం గురించి తెలియజేయునది చౌదరిగూడ మండల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ మరియు మహాత్మ జ్యోతి రావు పూలె విగ్రహాల ఆవిష్కరణ సమావేశం ఏర్పాటు చేసుకొని వచ్చే నెలలో ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలి ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు యువజన నాయకులు అందరి కలిసి సమావేశ కార్యక్రమం నిర్వహించడం మేరకు తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్కరి అభిప్రాయం తెలుపగలరని మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు కోరారు.

## క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

మక్తల్ మార్చి 24 ప్రజా దర్బార్ మక్తల్ ప్రపంచ క్షయ వ్యాధి నివారణ పై కర్ని ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది.ఆశ వర్కర్లతో ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి నుండి అంబెడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.క్షయవ్యాధి - టీబీ వ్యాధి అనేది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. క్షయవ్యాధి దగ్గు, తుమ్మడం ఉమ్మివేయడం ద్వారా గాల్లో కలుస్తుంది. దాని ద్వారా ఆరోగ్యంవంతమైన వాళ్లకు సోకుతుందని. ప్రపంచ జనాభాలో నాలుగింట ఒకవంతు మంది క్షయవ్యాధి బారిన పడుతున్నారు. క్షయవ్యాధి అనాది కాలం నుండి బాధలకు మరణాలకు ప్రధాన కారణమౌవు తుంది.ఈ వ్యాధిని పురాతన మానవ వ్యాధులలో ఒకటిగా నమ్ముతారు, ఏళ్ళ తరబడి క్షయవ్యాధి వైద్యపరమైన చిక్కులు, సామాజిక ఆర్థిక ఇబందులు చూపుతుందని. అందుకు ప్రభుత్వ పరంగా నిర్దిష్టమైన సమయంలో చికిత్స పొందితే వ్యాధి నివారించవచ్చని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ డాక్టర్. మెడికల్ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# గోడుకొండ్లలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



చింతపల్లి, మార్చి 24 (ప్రజాదర్బార్): చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల మాల్ వెంకటేశ్వర్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లోజు జగన్ చారి, మాస భాస్కర్, మద్దెల కృష్ణ గౌడ్, ఈడుకుల రామ్, గ్యార పోచయ్య, గ్యార యాదయ్య, బాదేపల్లి నిరంజన్ గౌడ్, కోడిదూటి లక్ష్మణ్, పాలకూర్ల శంకర్ గౌడ్, సురిగి వెంకటయ్య, బండారి కృష్ణ, హాజరై కరపత్రాలను ఆవిష్కరించారు. అలాగే శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ అల్వాల జంగయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

# అంగన్‌వాడీ చిన్నారుల వికాసానికి ఎస్‌బిఐ చేయూత




నెక్కొండ(ప్రజాదర్బార్)మార్చి24: మండలంలోని అలంకానిపేట అంగన్‌వాడీ కేంద్రం–1 చిన్నారులకు ఎస్‌బీఐ పాన్ ఇండియా సీఎస్ఆర్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యా, పోషకాహార సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్ఈడీ టీవీ, రైస్ కుక్కర్, వాటర్ ఫిల్టర్, స్టీల్ ప్లేట్లు, గ్లాసులతో పాటు విద్యార్థులకు అవసరమైన పలకలు, పుస్తకాలను అందజేశారు. సర్పంచ్ రాంపెల్లి నిరోష శ్రవణ్ మాట్లాడుతూ పిల్లల విద్యాభివృద్ధికి, మెరుగైన పోషణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ ఎస్‌బీఐ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేయగా, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ లైలాయా టీవీని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మధురిమ, సూపర్వైజర్ నజ్మా, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, మంజుల, ఆయమ్మలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి. నాగేశ్వరరావు

జిన్నారం, మార్చి 24 (ప్రజాదర్బార్): జిన్నారం మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై జిన్నారం మున్సిపల్ కార్యాలయ మేనేజర్‌కు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న సుమారు 75 మంది కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.9,500 వేతనం కూడా సరిపోవడం లేదని, కనీసం ప్రతి నెల సమయానికి చెల్లిస్తే కొంత ఉపశమనం లభిస్తుందని అన్నారు. మున్సిపల్ ఏర్పడి ఎనిమిది నెలలు గడిచినా, ప్రభుత్వ జీవో ప్రకారం రూ.15,600 వేతనం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జీతాలు అందక కార్మికులు అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సి వస్తోందని, ఇది దయనీయ పరిస్థితి అని అన్నారు. మున్సిపల్ స్థాయి సదుపాయాలు లేకుండానే మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. జిన్నారం మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులను కోరారు. అలాగే మున్సిపల్ కార్మికులకు ఇప్పటివరకు యూనిఫాంలు, సబ్బులు, నూనెలు, బెల్లం వంటి అవసరమైన సామాగ్రి అందించలేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం మార్చి 30, 31 మరియు ఏప్రిల్ 1 తేదీల్లో నిరవధిక నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు నర్సింలు, శేఖర్, బిక్షపతి, శ్రీశైలం, సాలమ్మ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్షయ దినోత్సవం...



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి24: ఆదిలాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ గిరిజన డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ క్షయ దినోత్సవం వరల్డ్ టీబీ డే ను ఎన్ఎస్ఎస్ యూనిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయపట్ల అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఊపిరితిత్తులను మాత్రమే కాక శరీరంలో ఇతర భాగాలకు వ్యాపించవచ్చునని, సరైన సమయంలో నిర్ధారణ చేసి పూర్తి చికిత్స తీసుకుంటేనే ఈ వ్యాధి నయమవుతుందని తెలిపారు. అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు వారాల దగ్గు, రాత్రిపూట జ్వరం, విపరీతమైన చెమటలు, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు శిరీష, శ్రీలత, సునీల్, శ్రీనివాస్, జితేందర్, ప్రవీణ్,రామకృష్ణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం ఆరోగ్యంగానే ఉంటేనే దేశం బలంగా ఉంటుంది:జిల్లా కలెక్టర్

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 24. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందనీ టీబీపై పోరాటం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టీబీ దినోత్సవంలో మున్సిపల్ కార్మికులకు ఏర్పాటు చేసిన ఉచిత టీబీ స్క్రీనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబీపై ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని సూచించారు. ప్రభుత్వం టీబీ నిర్మూలనకు అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యంగా టీబీ రహిత తెలంగాణ కోసం మన జిల్లాకు మొబైల్ ఎక్సరే మిషన్ ను అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో టీబీ నిర్మూలనకు 35 గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలలో మొబైల్ ఎక్సర్ ద్వారా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ చేపట్టి 6 నెలలు పాటు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. లక్షణాలు గుర్తించిన వ్యక్తులకు ఉచిత వైద్య సేవలతో పాటు పోషణ కిట్లను సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కార్మికులు, ఆశా కార్యకర్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సైనికులని అభినందించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో భాగంగా మున్సిపల్ కార్మికులకు, ఆశా సిబ్బందికి ప్రత్యేకంగా వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు

# గ్రామాల అభివృద్ధికి జర్నలిస్టుల సహకారం అవసరం
## -- సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్



జన్నారం, మార్చి 24( ప్రజాదర్బార్ ) మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరులు వారధిలా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, పారదర్శకమైన పాలన అందించడంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారం అవసరమని ఆయన అన్నారు. అనంతరం నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి వెంకటయ్య, కోశాధికారి శీల చంద్రశేఖర్, సభ్యులు మందపల్లి కాంతయ్యలను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సన్మానం అందుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. వార్తల సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి వాసాల నరేష్, ఉపాధ్యక్షులు జిల్లపెల్లి గోపాల్, సుతారి సుమలత-వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా విడుదలపై నేతలకు పాలాభిషేకం



జన్నారం, మార్చి 24( ప్రజాదర్బార్) తెలంగాణ ప్రజా పాలనలో రైతును రాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు, జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఏఎంసీ చైర్మన్ దుర్గమ్మ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, అజ్మీర నందు నాయక్, జక్కు భూమేష్, మచ్చ శంకరయ్య, మామిడిపల్లి ఇందయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్, ముత్యం రాజన్న, షాకీర్ అలీ, తీర్మాల గంగన్న, పేరం శేఖర్, ఆరే శిరీష్ కుమార్,బండారు స్వామి తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి చల్లని చూపులు మనందరిపై ఉండాలి:ఎంపీ రఘునందన్ రావు

జిన్నారం, మార్చి 24 (ప్రజాదర్బార్): జిన్నారం మున్సిపల్ ప్రజలపై ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు ఆకాంక్షించారు. మంగళవారం జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట గ్రామంలోని ఎల్లమ్మ ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం దేవత అనుగ్రహం అవసరమని పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతి, సుభిక్షం నెలకొనాలని ప్రార్థించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించటం ఆనందదాయకమని తెలిపారు.బిజెపి కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ పాల్గొని స్థానికులతో మాట్లాడారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి, బొంతపల్లి ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్,నరసింహా రెడ్డి ,బిజెపి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది.



# మార్చి 25 రైతు భరోసా దరఖాస్తుల గడువు పూర్తి మండల వ్యవసాయ అధికారి జనార్ధన్



అయిజ మార్చి 24 ( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఐజ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా యాసంగి-2025 సంవత్సరానికి సంబంధించినటువంటి గడువు తేదీ రేపటితో అనగా 25-03-2026 తో ముగియనున్నది, కాబట్టి రైతు సోదరులు తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. మంగళవారం రైతుల నుండి రైతు భరోసా దరఖాస్తులు వ్యవసాయ అధికారులు స్వీకరించారు. రైతు భరోసా కీ కావలసిన పత్రాలు పట్టాదారు పొలం పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం ఆధార్ కార్డు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు తేజస్విని, లోకరాజ్, విజయ్ కుమార్, జయన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు,

# పాలమూరు యూనివర్సిటీ ఖో ఖో జట్టు కోచ్గా చెన్నారం వెంకటప్ప

మద్దూర్, మండల్ మార్చి 24 (ప్రజా దర్బార్)మద్దూరు:పాలమూరు యూనివర్సిటీ ఖో ఖో జట్టు మంగళవారం కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరికి బయలుదేరింది. ఆల్ ఇండియా సౌత్ జోన్ ఖో ఖో టోర్నమెంట్ ఈ నెల 26 నుండి 29 వరకు నిర్వహించబడనుండగా ఈ పోటీల్లో పాల్గొనేందుకు జట్టు సిద్ధమైంది. ఈ జట్టుకు కోచ్గా చెన్నారం వెంకటప్ప వ్యవహరించనున్నారు.చెన్నారం వెంకటప్ప ప్రస్తుతం మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన కోచ్గా నియామకం కావడం పట్ల మద్దూరు మరియు నిడ్జింత మండల విద్యాధికారులు బాలకిష్టప్ప, ఆంజనేయులు, రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవితతో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులు ఉత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.



# పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



## - కుల్కచర్ల జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ - లెక్కల మాస్టర్ గా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ- సీసీ రోడ్లు,ప్రహరీ గోడల అభివృద్ధి పనులను ఈనెల 27 లోపు పూర్తి చేయాలి:వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ





కుల్కచర్ల,మార్చి 24(ప్రజాదర్బార్) విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా విద్యా బోధన ఉండాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.మంగళవారం పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రంతో పాటు సీసీ రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ దీపక్ తివారీ పరిశీలించారు.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న క్రమంలో 10 తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండటంతో ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు గణిత సబ్జెక్టులో సమీకరణపై మెళుకువలను సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న క్రమంలో ప్రత్యేక తరగతులను నిర్వహించబడుతున్నాయని,మీరంతా బాగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. సబ్జెక్టు పరంగా ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలు వారికి అందిస్తున్న పోషక ఆహారం, గుడ్ల పంపిణీ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన క్రమంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటకాల నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. మండల కేంద్రంలోని కళ్యాణ్ నగర్ లో నూతనంగా వేయించిన సీసీ రోడ్డును కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటికే మంజూరైన వివిధ అభివృద్ధి పనులైన సీసీ రోడ్లు, ప్రహరీ గోడల పనులను ఈనెల 27 లోపు పూర్తి చేయాలని,అదేవిధంగా పూర్తి అయిన అభివృద్ధి పనులకు పెయింటింగ్ పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులు సూచించారు. కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో రామకృష్ణ,ఎంఈఓ హబీబ్ అహ్మద్, కుల్కచర్ల సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనే యులు తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ.




భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మార్చి 24.భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆధ్వర్యంలో Arrive Aliveµ' కార్యక్రమంలో భాగంగా ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. హన్మకొండకు చెందిన శరత్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, డ్రైవర్ల కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, వారి ప్రాణ భద్రతను కాపాడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. డ్రైవర్లు తమ కంటి చూపును నిరంతరం పరీక్షించుకుని అవసరమైన చికిత్స పొందాలని సూచించారు.ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో డ్రైవర్లు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్‌టేకింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు.కంటిచూపు సరిగా లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతుందని, రోడ్డుపై సూచనలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి డ్రైవర్ తన భద్రతతో పాటు తన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఎస్పీ కళ్లద్దాలు అందజేశారు. సుమారు 300 మందికి పైగా ఆటో, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు. అదనపు ఎస్పీ నరేష్ కుమార్ , డిఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మరియు డ్రగ్స్ పై

# ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయండి

## కడ్తాల్, ఆమనగల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయండి-సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కడ్తాల్కడ్తాల్ ప్రజాదర్బార్ ప్రతినిధి మార్చ్ 24 : రంగారెడ్డి జిల్లా కడ్తాల్, ఆమనగల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాలలో గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం,కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవికి హైదరాబాద్ ఎక్సైజ్ భవన్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో యువతపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి మరియు ఇతర డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, నేరాల పెరుగుదల,రోడ్డు ప్రమాదాలు వంటి అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. అలాగే, ఈ మండలాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, డ్రగ్స్ కదలికలను అరికట్టాలని కోరారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువతను మాదకద్రవ్యాల ప్రమాదాల గురించి చైతన్యపరచాలని కోరారు.

# పెరుగుతున్న ఎండలు ప్రజల ఆరోగ్యంపై పెరుగుతున్న ముప్పు

# జాగ్రత్తనే జీవ రక్షణ - వేసవి నుండి మీ కుటుంబాన్ని కాపాడుకోండి

## --అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిక--ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు తప్పనిసరి- డాక్టర్ .ఆగంతం నరేష్ పిల్లల వైద్య నిపుణులు, జగిత్యాల,



జగిత్యాల , మార్చి24, (ప్రజాదర్బార్) తెలంగాణ రాష్ట్రంలో ఎండ తీవ్రత రోజు రోజుకీ పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు తెలుపుతున్నారు వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు మరింతగా పెరగడం ఖాయం కానుంన్నది అని స్పష్టం చేసింది.ఎండ నుంచి రక్షణకు తప్పనిసరి జాగ్రత్తలు పాటించాలి అని జగిత్యాల పట్టణం లోని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆగంతం నరేష్ అరుణి ఆసుపత్రి వారు తెలుపుతూ ఈ ఎండా కాలంలో మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అంశం ఉష్ణోగ్రతల తక్షణ మార్పులు. ఈ కాలంలో శరీరం తాపనను నిలుపుకోవడం కష్టతరం అవుతుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ ఎండ ప్రభావానికి త్వరగా గురవుతారు. అందువల్ల వారు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. మధ్యహన్నా వేళలు మరియు ఉదయాన్నే బయటకు వెళ్లేటప్పుడు సన్నని కాటన్ దుస్తులు తప్పనిసరిగా ధరించాలి. దాహంగా ఉన్నా లేకున్నా కూడా శరీరంలో నీటి శాతం తగ్గకుండా తరచుగా నీరుతాగాలి. వ్యాధి నిరోధక శక్తిని పెంచే పండ్లు, ఆకుకూరలు, నిమ్మ, కమల, జామ, ఉసిరి వంటి విటమిన్ 'సి' సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం మంచిది.వేడి వేడి సూప్లు, టీ, కాఫీ, పాలు వంటి పానీయాలు తగ్గించుకోవాలి. ఫ్రిజ్ లోని నీరు కాకుండా కుండల లోని నీటిని మాత్రమె త్రాగాలి ఇలా త్రాగడం ఆరోగ్యానికి చాలా మంచిది రాత్రిపూట గదులు మూసి వేసుకోవడం కన్నా స్వల్ప గాలి ప్రవాహం ఉండేలా చూడాలి, లేకుంటే కార్బన్ మోనాక్సైడ్ వంటి వాయువులు నిలిచిపోవడం వల్ల శ్వాస సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మద్యాహన్న సమయంలో చిన్నవారు కానీ పెద్దవారు కానీ బయటకు వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనదారులు హెల్మెట్తో పాటు ఫేస్ మాస్క్ వాడితే వేడి గాలికి రక్షణ లభిస్తుంది. ఎండకాలంలో స్నానం చేయేటప్పుడు చల్లని నీటినే వాడాలి. చల్లని నీటితో స్నానం చేయడం వల్ల జబ్బులు రాకుండా దుర్వాసన రాకుండా ఉంటాయి . ముఖ్యంగా పిల్లలు వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, షుగర్ రోగులు, కిడ్నీ లేదా ఊపిరితిత్తుల సమస్యలతో ఉన్నవారిలో మరింత తీవ్రమవుతుంది. అందువల్ల నీటిని అధికంగా సేవించాలి డాక్టర్ సూచనల మేరకు తగిన ఆహార నియమాలు పాటించడం ఆరోగ్య పరిరక్షణకు అవసరం. సామాజికబాధ్యతగాచే యాల్సినవి కూడా ఈ ఎండకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే జాగ్రత్తలు తీసుకోవడం ఒక్కటే పరిష్కారం. చిన్న నిర్లక్ష్యమే పెద్ద వ్యాధికి కారణం కావచ్చు. కనుక వేడిని నిలుపుకోవడం, తగిన ఆహారం, సరైన దుస్తులు, సక్రమమైన జీవనశైలి పాటించడం ద్వారా వేడిని సులభంగా ఎదుర్కోవచ్చు. ప్రజలు ఈ మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని నిపుణులు ఈ క్రిందివిధంగా సూచిస్తున్నారు. ఎండకాలంలో పిల్లలు, యువకులు, వృద్ధులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన వేసవి జాగ్రత్తలు పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ముఖ్య సూచనలు వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలు అత్యంత సున్నితమైన వర్గంగా మారుతున్నారు. పెద్దలతో పోలిస్తే పిల్లల శరీరం వేడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. అందువల్ల సన్‌స్ట్రోక్ (వేడిగాలి దెబ్బ), డీహైడ్రేషన్ (నీరు తగ్గడం), ఆహార సంబంధిత ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం కలిసి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. సన్‌స్ట్రోక్ (వేడిగాలి దెబ్బ) గురించి తెలుసుకుందాం సన్‌స్ట్రోక్ అనేది అధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువసేపు గురికావడం వల్ల శరీర ఉష్ణోగ్రత ప్రమాదకరంగా పెరగడం.లక్షణాలు అధిక జ్వరం (39--40లీజ పైగా) చర్మం వేడిగా ఉండటం, చెమట లేకపోవడం తలనొప్పి, తల తిరగడంవాంతులు అలసట, అపస్మారం (తీవ్రమైన పరిస్థితుల్లో) వెల్లుతారు పిల్లలు ఎందుకు ఎక్కువగా అనారోగ్యానికి ప్రభావితమవుతారు?త్వరగా డీహైడ్రేషన్ అవుతారు లక్షణాలను సరిగా చెప్పలేరు బయట ఎక్కువసేపు ఆడుతారు కాబట్టి ఈ జాగ్రత్తలు తీసుకోవాలి మధ్యాహ్నం 11 గంటల నుంచి 4 గంటల వరకు బయటకు పంపవద్దు తేలికపాటి, తెల్లటి లేదా పల్చని రంగుల కాటన్ బట్టలు వేయించాలి బయటకు వెళ్తే టోపీ, గొడుగు ఉపయోగించాలి నీడలో లేదా ఇంట్లో ఆడేలా ప్రోత్సహించాలి. సన్‌స్ట్రోక్ వచ్చినప్పుడు చేయాల్సింది ఏమిటీ అంటే రోగిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లాలి చల్లని నీటి గుడ్డతో శరీరాన్ని తుడవాలి పిల్లవాడు స్పృహలో ఉంటే ద్రవాలు ఇవ్వాలి పరిస్థితి తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి డీహైడ్రేషన్ (నీరు తగ్గడం) ప్రమాదం వేసవిలో చెమట ఎక్కువగా రావడం వల్ల శరీరంలో నీరు తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో వేగంగా జరుగుతుంది.లక్షణాలు చూస్తుంటే నోరు, పెదాలు ఎండిపోవడం, మూత్రం తగ్గిపోవడం లేదా ముదురు రంగులో రావడం బలహీనత, చిరాకు చిన్నపిల్లల్లో కన్నీళ్లు లేకుండా ఏడవడం జరుగును ఇలాంటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లలకు తరచుగా నీరు తాగించే అలవాటు చేయాలి దాహం లేకపోయినా కూడా ద్రవాలు ఇవ్వాలి. ఓ ఆర్ ఎస్ ద్రావణం కొబ్బరి నీరు నిమ్మరసం మజ్జిగ త్రాగాలి ఎప్పుడు డాక్టర్‌ను సంప్రదించాలి అంటే వాంతులు, విరేచనాలు ఆగకపోతే పిల్లవాడు నీరు తాగలేకపోతే తీవ్రమైన బలహీనత ఉంటేఆహార పరిశుభ్రత (ఫుడ్ హైజీన్) ముఖ్యము గా వేసవిలో ఆహారం త్వరగా పాడైపోతుంది. దీని వల్ల విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదకర అలవాట్లు బయట దొరికే ఆహారం తినడం కట్ చేసిన పండ్లు కొనడం పాత ఆహారం తినడం వల్ల వస్తుంది కాబట్టి సురక్షిత ఆహారం తినండి ఆరోగ్యం గా ఉండండి వైద్యుల సూచనల ప్రకారం పిల్లలకు ఎప్పుడూ తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలి పండ్లు, కూరగాయలు బాగా కడగినవి ఇవ్వాలి ఆహారాన్ని మూత పెట్టి ఉంచాలిఫ్రిజ్‌లో సరిగా నిల్వ చేయాలి తినే ముందు చేతులు కడుక్కోవడం అలవాటు చేయాలి. పిల్లల కోసం సాధారణ వేసవి జాగ్రత్తలు ?: ఇంట్లో గాలి చలామణి బాగా ఉండేలా చూడాలి ఫ్యాన్, కూలర్ ఉపయోగించాలిపిల్లలకు సరైన విశ్రాంతి ఇవ్వాలి పాఠశాలలో బయట మధ్యాహ్నం సమయంలో బయట ఆటలు తగ్గించాలి తాగునీరు అందుబాటులో ఉండాలి పిల్లలు వాటర్ బాటిల్ తీసుకెళ్లేలా చూడాలి తల్లిదండ్రులకు ముఖ్య హెచ్చరిక ఎప్పుడూ పిల్లలను కారులో ఒంటరిగా వదిలిపెట్టకండి కారులో ఉష్ణోగ్రత త్వరగా పెరిగి ప్రమాదం కలిగిస్తుంది ఇది వైద్యుల సూచన వేసవి సంబంధిత సమస్యలు చిన్నవిగా కనిపించినా, నిర్లక్ష్యం చేస్తే తీవ్రమవుతాయి. ప్రారంభ దశలోనే జాగ్రత్తలు తీసుకుంటే పిల్లలను సురక్షితంగా కాపాడవచ్చు. పిల్లలకు ఆహారమివ్వండిలా... చిన్న పిల్లలకు ఎంత ఆహారం ఇవ్వాలి అన్న ప్రశ్న ప్రతి తల్లిని వేదిస్తుంది. ఇదిగో ఈ పట్టిక ఆధారంగా ఆహారం అందిస్తే సరి. 0-3 నెలల పిల్లలకి... బేబీ ఎప్పుడు కావాలంటే అప్పుడు తల్లి పాలు ఇవ్వాలి. తల్లిపాలు సరిపోకపోతే పోతపాలు పట్టించాలి. 0-15 రోజుల బేబీకి ఒక పాళ్లు పాలు, రెండు పాళ్లు నీళ్లు. రెండు వారాల పాపాయికి రెండు పాళ్లు పాలు, ఒక పాలు నీళ్లు. 6 వారాల నుంచి 3 నెలల పాపాయికి మూడు పాళ్లు పాలు. ఒక పాలు నీళ్లు. ఓ నెలల నుంచి నీళు కలపని చిక్కటి పాలు పట్టొచ్చు. ఒక వేళ పాప సరిగ్గా జీరం చేసుకోవడం లేదని అనిపిస్తే తగినంత నీళ్లు కలిపి, తర్వాత నీటి శాతాన్ని తగ్గించాలి. 3-6 నెలల పాపాయికి...తల్లిపాలు, పోతపాలు, మెత్తగా వండిన అన్నం లేక ఉప్మా రవ్వ, లేదా సగ్గుబియ్యం, కొద్దిగా పప్పు కూడా కలపాలి. మెత్తగా ఉడికించిన బంగాళా దుంప, టమోటో, గుజ్జు, అరటి పండు. 1-2 టీస్పూన్లు, ఉడికించిన మెత్తని గుడ్డు. 6-9 నెలల పాపాయికి....తల్లిపాలు, పోతపాలు, ఇంకా పైన పేర్కొన్న ఆహారంలో అరకప్పు వరకూ ఇవ్వొచ్చు. 9-1 సంవత్సరాల పిల్లలకి.... పోతపాలు, పైన చెప్పిన ఆహారంలో బ్రెడ్, చపాతీ, జావ... వండిన మెత్తటి కూరగాయలు మెత్తగా వుడికించిన వండిన మాంసాహారం సూప్స ఇవ్వొచ్చు. 2-5 సంవత్సరాల పిల్లలకి... ఇడ్లీ, రాగి జావ, బ్రెడ్ వీటిలో ఏదో ఒక దానితో పాటు పాలు ఒక గ్లాసు, మధ్యలో ఒక పండు, లంచ్లో అన్నం లేక-చపాతీ, పప్పు కూరగాయలు, పెరుగు, సాయంత్రం పాలు, వేయించిన పల్లీలు, లేదా ఉడకబెట్టిన శనగలు, లేక గుడ్డు లేక అరటిపండు. రాత్రి భోజనానికి అన్నం లేక పెరుగు, కూరగాయలు, రాత్రి పడుకోబేయే ముందు పాలు ఇవ్వొచ్చు.పిల్లలలకి నీళ్లు ఎక్కువగా



తాగించండి, ఈ ఎండ కాలంలో జ్వరం వచ్చినప్పుడు వెంటనే డాక్టర్ దగ్గరకి తీసుకువెళ్లి చూపించండి ఆ తగ్గుతుందిలే అని అశ్రద్ధ చేస్తే లోలోపల ఇన్ఫెక్షన్ పెరిగే అవకాశం ఉంది. పిల్లలకు వృద్ధులకు ప్రతి ఒక్కరికి ఆరోగ్యకర జీవనశైలికి సూచనలుఆరోగ్యకరమైన జీవన విధానం లేనిపక్షంలో ప్రపం చంలోనే అత్యుత్తమమైన ఏ వ్యాయామ ప్రక్రియ చేపట్టినా సత్ఫలితాల నివ్వదు. ఆరోగ్యకరమైన జీవన సరళిని అలవర్చు కోవాలంటే రెండు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.మొదటి అంశం డైట్ – అంటే ఆహార నియమాలకు సంబంధించి నది. రెండవ అంశం మోడరేషన్ – అంటే మితం, పరిమితంగా వ్యవహరించడం. డైట్ చక్కని ఆరోగ్యానికి నాంది పలకడమే కాకుండా, శరీరానికి కావలసిన పోషక విలువలను సరైనరీతిలోఅందజేస్తే,మితంగాసేవించడం, నిగ్రహంగా వ్యవహరించడం మోడ రేషన్ లేదా రిస్ట్రెయింట్ను సూచిస్తుంది. అంటే అతిగా వ్యవహరించాల్సిన ఏ చర్యలనైనా కుదించి చేపట్టడం ఆరోగ్యకరమైనఅంశమవుతుందని చెప్పవచ్చు. ఆఫీస్ లలో దైనందిన వ్యాపకాల్లో అతిగా వ్యవహరించడం కావచ్చు. లేదా పార్టీల్లో పాల్గొనిఅతిగా మత్తుపానీయాలు సేవించడం కావచ్చు. అతిగా భుజించడం కావచ్చు. సమతుల్య జీవన విధానంలో పొగ తాగడం పూర్తిగా నిషేధం. పొగ తాగడం వలన శరీరంలో కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా చేరి, తద్వారా శ్వాసకోశం గ్రహించే ఆక్సిజన్స్వీకరణలో హీమోగ్లోబిన్ను ఆటంకపరుస్తుంది. ఆవిధంగా ఆక్సిజన్ పరిమాణం తగ్గినప్పుడు పోషక విలువల శాతం తగ్గి శరీరం శక్తివిహీనమవు తుంది. అందు వల్ల పొగతాగేవారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావడం కష్టమవుతుంది. నిజానికి సిగరెట్, బీడి, చుట్ట వంటి పొగాకు ఉత్పత్తుల్లో నికోటిన్ అనే ప్రాణాంతకమైన పదార్థంవలన వ్యాయామ ప్రక్రియల వత్తిడి కలిగినప్పుడు గుండెకు, శ్వాసకోశానికి, ఇతర కండరాలకు హాని కలుగుతుందని వైద్య శాస్త్రం పేర్కొంటున్నది. ఖచ్చితంగా పొగ తాగే అలవాటు ఉండి, వ్యాయామ ప్రక్రియలు చేపట్టదలిస్తే వ్యాయామ ప్రక్రియలకు ముందు కనీసం అరగంట ముందు పొగ తాగడం ఆపివేయాలి. వ్యాయామానంతరం శరీర భాగాలు విశ్రాంతి పొందే వరకూ పొగ తాగకూడదు. వ్యాయామ ప్రక్రియల అభ్యాసాన్ని నికోటిన్ ఆటంకపరచడమే కాకుండా, శరీరాన్ని ఇతర వ్యాధుల బారిన పడవేస్తుంది.

# సింగరేణి పేరుతో నియోజకవర్గం ఏర్పాటు చేయాలి..





కారేపల్లి, ప్రజాదర్బార్ మా ర్చ్ 24 2029 వరకు దేశం లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సింగరేణి మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ సింగరేణి పేరుతో నియోజకవర్గం ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ సింగరేణి ఈ పదం తెలియని వారు భారతదేశంలోనే బహుశా ఉండకపోవచ్చు, ఎందుకంటే సింగరేణి గ్రామం సమీపంలో మొట్టమొదటగా బొగ్గు బయటపడగా, సింగరేణి గ్రామం పేరునే తన సంస్థకు పెట్టుకున్న సింగరేణి కాలరీస్ సంస్థ దేశవ్యాప్తంగా బొగ్గును వెలికితీస్తుండడంతో ఈ గ్రామం పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతుంది. అలాంటి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న సింగరేణి సంస్థ కు పుట్టినిల్లు అయిన సింగరేణి గ్రామాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ సింగరేణి గ్రామం పేరుతోనే నియోజకవర్గం ఏర్పాటు చేయాలని గత నాలుగు దశాబ్దాల ప్రజల కలను ప్రస్తుత పాలకులు నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 శాసనసభ రెండు లోక్ సభ నియోజకవర్గాలు ఉండగా, నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా ఖమ్మం జిల్లాకు మరో రెండు నియోజకవర్గాలు వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి పేరుతో శాసనసభ నియోజకవర్గాన్ని సింగరేణి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.సింగరేణి, కామేపల్లి, రఘునాధపాలెం మూడు మండలాలతో కలిపి లేదా సింగరేణి, కామేపల్లి ,ఏన్కూరు ఈ మూడు మండలాలను కలిపి సింగరేణి కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత అభివృద్ధితోపాటు ఎంతో చారిత్రక నేపధ్యం ఉన్న సింగరేణి గ్రామానికి సముచిత న్యాయం చేసినట్లు అవుతుందని, అంతేగాక సింగరేణి అనే పేరు బొగ్గుగనుల సంస్థ పేరు మాత్రమే అని భావిస్తున్న ప్రజలకు కూడా సింగరేణి అనే పేరుతో ఒక గ్రామం ఉందని, ఆ పేరునే బొగ్గు గనుల సంస్థకు నామకరణం చేశారనే విషయం దేశవ్యాప్తంగా చాటి చెప్పినట్లు అవుతుంది. అలాగే సింగరేణి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు మండలంలోని ప్రజాప్రతినిధులు జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రులు కూడా సహకరిస్తే సింగరేణి నియోజకవర్గం ఏర్పడడం అంత కష్టమేమీ కాదన్నారు.

## ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు అధిక ఆదాయం

మద్దూర్, మండల్ మార్చి 24 (ప్రజా దర్బార్) మద్దూరు:వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారం రైతు వేదికలో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాని ప్రయోజనాలపై రాష్ట్రంలో పంట విస్తీర్ణాన్ని గరిష్టంగా పెంచుటపై అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు అలాగే అనుకూల భూభాగాలు గుర్తించి రైతులను ప్రోత్సహించి ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, జోన్ సుధాకర్, సాయిబాబా, హార్టికల్చర్ అధికారులు, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, రామకృష్ణ, రేష్మ, తదితరులు పాల్గొన్నారు,

## టార్పాలిన్ లేకుండా ఇసుక రవాణా

వాంకిడి పీజా దర్బార్ మార్చి 24 చోర్ పెల్లి నుంచి సుమారు 10 కిలోమీటర్లు దూరంలో వాంకిడి వరకు ఇసుక రవాణా నిబంధనలు పాటించబడకపోవడం పై వాహనదారులు మరియు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికుల ప్రకారం, ట్రాక్టర్లలో ఇసుకను టార్పాలిన్ లేకుండా తరలించడం వల్ల రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తూ చెప్పారు, "ట్రాక్టర్ వెంటనే పోతే ఇసుక కళ్లలోకి వడుతుంది, ఇది ప్రమాదానికి కారణం అవుతుంది."ప్రజల అభిప్రాయం ప్రకారం, గాలి కారణంగా ఇసుక వాహనదారుల కళ్లలోకి పడుతూ ప్రమాదాలకు దారి తీస్తోంది, ఇది రహదారి భద్రతను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.గ్రామస్థులు, ట్రాక్టర్ యజమానులు భద్రతా నిబంధనలు పాటిస్తూ టార్పాలిన్ కప్పి ఇసుక రవాణా చేయాలని కోరుతున్నారు. అంతేకాక, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రేపటితో ముగియనున్న 'రైతు భరోసా' దరఖాస్తుల గడువు: ఏఈఓ లోకరాజు

అయిజ మార్చి 24 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా (యాసంగి-2025) పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువు రేపటితో ముగియనుందని అయిజ మండల వ్యవసాయ విస్తరణ అధికారి లోకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లోని రైతులు ఈ అవకాశాన్ని గమనించాలని ఆయన కోరారు. మార్చి 25, 2026 (బుధవారం) దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని, కావున అర్హులైన రైతు సోదరులందరూ వెంటనే తమ దరఖాస్తులను సమర్పించి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు రైతులు తమ దరఖాస్తుతో పాటు ఈ క్రింది పత్రాలను జతచేయాల్సినవి పట్టాదారు పాలం పాస్ పుస్తకం,బ్యాంకు పాస్పు స్తకం,ఆధార్ కార్డు,గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు



కాబట్టి, రైతులు ఆలస్యం చేయకుండా త్వరపడాలని ఏఈఓ లోకరాజు సూచించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే బోథ్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

బోథ్,(ప్రజాదర్బార్, మార్చ్, 23 బోథ్ మండల ప్రజల దీర్ఘకాలిక అవసరమైన ఫైర్ స్టేషన్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం ప్రజా పాలనకు, పారదర్శక పరిపాలనకు నిలువుటద్దం. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు అత్యవసరమైన ఈ సదుపాయం ఇప్పటికైనా అందుబాటులోకి రావడం పట్ల బోథ్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కీలక అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ఫైర్ స్టేషన్ కోసం ప్రజలు, ప్రజా ప్రతినిధులు చేసిన న్యాయమైన డిమాండ్లకు స్పందించకుండా, ఉద్యమాలు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. అధికార మదంతో ప్రజల స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నం చేయడం అప్పటి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నిరసనలు అణచివేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది. బోథ్ మండల ప్రజలు అగ్నిప్రమాదాల సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులు, ప్రమాదాలు---అల్ తెస్ క్లీర్లీ రిఫలెక్ట్ ద ఫెయిల్యూర్ ఆఫ్ ద ప్రీవియస్ అడ్మినిస్ట్రేషన్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ఇది కేవలం ఒక ఫైర్ స్టేషన్ మంజూరు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు ఇచ్చిన గౌరవం కూడా. ఇకపై కూడా బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం ప్రజా పాలనతోనే సాధ్యం. షేక్ షాకీర్ వార్డు సభ్యులు, బోథ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం

వాంకిడి ప్రజా దర్బార్ మార్చి 24 బంబార: గ్రామపంచాయతీ పరిధిలోని గోండు కొసార గ్రామంలో ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణాజీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణాజీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాదే సంతోష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గురునులే మెంగజి, డికొండ మహేష్, కర్పెత రామచందర్, సెల్వాట్ కార్ పెట్టు, వాడై దుర్గాజీ, మెంగు, గోపాల్ సోయం, దౌలత్ రావ్, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ చారి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి

## మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ అంకిత్..



అన్నపురెడ్డిపల్లి, మర్చి 24 (ప్రజాదర్బార్ ) ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండ లంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా మరియు వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. మొదటగాఅన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్‌పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (అప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్‌పై అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్‌రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి , ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు



సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు మరియు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రు లకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఐపీఎస్






నల్లగొండ(తిప్పర్తి) మార్చి 24 (ప్రజాదర్బార్) ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఐపీఎస్ అన్నారు.నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ పరిశీలించి,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న మరియు నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .సైబర్ క్రైమ్ మరియు డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ శంకర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో పర్యటించిన కార్పొరేషన్ కమిషనర్ - నగరంలోని శ్రీనివాస కాలనీ, షా సాబ్ గుట్ట, బండమీదిపల్లి, మర్లు లో సిబ్బందితో కలిసి పర్యటన

(ప్రజాదర్బార్ /మహబూబునగర్) మహబూబునగర్ నగర కమిషనర్ రామానుజులు రెడ్డి మంగళవారం నగరంలోని పలు డివిజన్ల లో పర్యటించారు. ఆస్తిపన్ను వసూలు చేస్తున్న సిబ్బందితో కలిసి ఆయన శ్రీనివాస కాలనీ, శ్యాసాబు గుట్ట, బండమీదిపల్లి, మర్లు డివిజన్ల లో పర్యటించారు. ఆస్తి పన్ను కట్టని వారి దుకాణాలను సీజ్ చేశారు. ఆస్తి పన్ను తొందరగా చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు. ఈ ఈ హేమలత, ఏసిపి కరుణాకర్, ఏఎంసి రాజన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# క్షయ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ ప్రజాదర్బార్ మార్చి24: హనుమకొండ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ హాజరై క్షయ వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించి కిట్లను పంపిణీ చేశారు. స్పెషలిస్ట్ వైద్యుల శిబిరంలో 6 విభాగముల స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలు అందించడం జరిగింది అలాగే అవసరమైన వారికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించరూ. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడారు. హై రిస్క్ ఉన్న గ్రామాలలో స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించాలని అన్నారు. వంద శాతం స్క్రీనింగ్ పరీక్షలు జరగాలన్నారు. టీబీ బారిన పడిన వారికి ప్రభుత్వంతో ప్రైవేట్ ఆస్పత్రులు, ఉద్యోగుల నుండి పౌష్టిక ఆహారం కలిగిన న్యూట్రిషన్ కిట్లను అందజేయడం అభినందనీయమన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ కీలకపాత్రను పోషించాలన్నారు. వచ్చే ఏడాది ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నాటికి హనుమకొండ జిల్లాను టీబీ ముక్త్ జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని, అందుకు కృషి చేయాలని కోరారు. టిబి వ్యాధి లక్షణాల బారిన పడి నిర్ధారణ అయిన వారు ఆరు నెలలపాటు సరైన మందులు, పౌష్టిక ఆహారం తీసుకున్నట్లయితే వ్యాధి నుంచి కోలుకోవచ్చని అన్నారు. అందరూ ఆలోచించి కలిసి పనిచేస్తే టీబీ నివారించవచ్చునని పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వంద శాతం స్క్రీనింగ్ చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో టీబీ నియంత్రణకు కృషి చేస్తామని అధికారులు, ప్రజలతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా 630 మంది టీబీ చికిత్స తీసుకుంటున్న వారికి న్యూట్రిషన్ కిట్స్ అందించిన ఆదిత్య హాస్పిటల్, ఇండియన్ రెడ్ క్రాస్ ,చక్రవర్తి హాస్పిటల్,ప్రతిమ రిలీఫ్ , ప్రశాంతి హాస్పిటల్,శ్రీ చక్ర ఆస్పత్రుల వారికి, అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించి ఇతరులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలన్నారు. టీబీ చాంపియన్ లు, టీబీ నియంత్రణ లో కృషిచేసిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా డాక్టర్ల వద్ద పరీక్ష చేయించుకుని నిర్ధారణ అయితే చికిత్స తీసుకోవాలని, చికిత్స కాలంలో మంచి పోషకాహారం తీసుకోవాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ రెండవ దశ కార్యక్రమంలో 100 రోజుల క్యాంపెయిన్ ను ప్రారంభించారు. జిల్లాలో 2025 సంవత్సరంలో 1614 టీవీ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించడం జరిగింది. 1416 మందికి కిచ పూర్తి కావడం జరిగింది అలాగే 252 మందికి నిక్షయ్ పోషన్ యోజన ద్వారా ప్రతినెల 1000 రూపాయలు చొప్పున ఆరు నెలల కాలం పాటు అందించడం జరిగిందన్నారు. జిల్లా టీవీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు జిల్లాలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ వివరాలను , ఇది వ్యాధి లక్షణములను తీసుకోవాల్సిన జాగ్రత్తలను చికిత్స గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి , డిప్యూటీ డెమో ప్రదీప్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ప్రోగ్రామ్ అధికారులు డా శ్రీనివాస్,డా రుబీనా,మెడికల్ ఆఫీసర్ డా స్పందన,జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన అధికారులకు శిక్షణ



(ప్రజాదర్బార్/మహబూబునగర్)జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం జనగణన చార్జీ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జన గణనలో చార్జీ స్థాయి లో వారు నిర్వహించ వలసిన విధులు గురించి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సెన్సెస్ డైరెక్టర్ జెడి లాజర్ బొంతు, ఏడి అర్ధ నారి స్వామి లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ పాల్గొన్నారు.

## గాలికుంటు టీకా ప్రయోజనాలను ప్రజల్లో అవగాహన కల్పించాలి

## మున్సిపాలిటీ చైర్ పర్సన్ యెర్నేని కుసుమవెంకటరత్నం బాబు



కోదాడ,మార్చి24(ప్రజాదర్బార్): గాలికుంటు వ్యాధి టీకా ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమవెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాల నుండి గాలి కుంటు టీకా జిల్లా ప్రచార రథాన్ని జెండా ఊపి మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాలికుంటు టీకా పై జిల్లా ప్రజలకు అవగాహన నిమిత్తం ఊరూరా తిరిగడానికి ఇలా ప్రచార రథం ఏర్పాటు చేయడం అత్యంత మంచి కార్యక్రమం అన్నారు. సాధారణంగా ఎంతో ఖర్చు చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటాం కాని కొన్ని సార్లు వాటి గురించి ప్రజల్లో సమయానికి సరైన అవగాహన కల్పించడంలో విఫలమైతే అనుకున్న లక్ష్యాలను అందుకోలేమని అన్నారు. దేశంలో పశువుల్లో గాలికుంటు వ్యాధి మహమ్మారిని సమూలంగా అంతరింపజేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహిస్తున్న గాలికుంటు టీకా కార్యక్రమం గ్రామ గ్రామాన పశుపోషకులకి, ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లాలో ఏర్పాటు చేసిన జిల్లా ప్రచార రథం ఊరూరా తిరిగి ప్రచారం చేసి విజయవంతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, గ్రంథాలయాల చైర్మన్ వంగవీటి రామారావు,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, కౌన్సిలర్ నాగేంద్రమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## గట్ల చిన్న కోటిరెడ్డి జ్ఞాపకార్థంగా చలివేంద్రం

పినపాక,మార్చి 24, ప్రజాధర్బార్: పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని సినిమా హాల్ సెంటర్‌లో గట్ల చిన్న కోటిరెడ్డి గారి జ్ఞాపకార్థంగా చలివేంద్రం (చలివాన్) ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆయన కుమారుడు గట్ల బాలకోటిరెడ్డి, గట్ల బాలిరెడ్డి కలిసి గత పది సంవత్సరాలుగా ప్రతి వేసవిలో నిర్వహిస్తూ సేవా భావాన్ని చాటుతున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం మూడు నెలల పాటు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, గ్రామస్తులకు మరియు ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, గట్ల కుటుంబం చేస్తున్న సేవను ప్రశంసిస్తున్నారు. స్మరించుకున్నారు.

## ఎస్కార్ట్స్ నుంచి వరి సాగు కోసం ప్రత్యేక ‘శౌర్య’ ట్రాక్టర్ విడుదల




హైదరాబాద్, మార్చి 24 (ప్రజా దర్బార్) : వ్యవసాయ యంత్రాలు, నిర్మాణ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థ అయిన ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ పవర్ ట్రాక్ శౌర్య పేరుతో కొత్త ‘సౌత్ స్పెషల్’ వరి ట్రాక్టర్ సిరీస్‌ను విడుదల చేసినట్లు ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్, ఎండీ నిఖిల్ నందా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్, ఎండీ నిఖిల్ నందా మాట్లాడుతూ ఈ సిరీస్‌లో 39 హెచ్‌పి నుండి 52 హెచ్‌పీ విభాగాలలో ఐదు వేర్వేరు రకాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. డెప్యూటీ ఎండీ అకిరా కాటూ మాట్లాడుతూ భారత దేశంలో ఎస్కార్ట్స్ కుబోటా సంస్థ కుబోటా, ఫామ్‌ట్రాక్, పవర్‌ట్రాక్ అనే మూడు బ్రాండ్‌ల పేరుతో ట్రాక్టర్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. హోల్ టైమ్ డైరెక్టర్, సీఎఫ్ఓ భరత్ మదన్ మాట్లాడుతూ ఇది తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని వరి సాగు ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొట్ట మొదటి వరి, మాగాణి ప్రత్యేక సిరీస్ అన్నారు. బిజినెస్ డివిజన్ చీఫ్ ఆఫీసర్ నీరజ్ మెహ్రా మాట్లాడుతూ ఈ ఆవిష్కరణ ద్వారా కీలకమైన వ్యవసాయ యాంత్రీకరణ విభాగంలో కంపెనీ తన ఉనికిని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. పవర్ ట్రాక్ బ్రాండ్ ద్వారా ఈ రకమైన ప్రత్యేక శ్రేణిని పరిచయం చేయడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

# అవగాహనతోనే క్షయ నిర్మూలనం సాధ్యం: కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 24 క్షయవ్యాధిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా "ఎస్..! వి కెన్ ఎండ్ టిబి" అనే థీమ్‌తో జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచుతూ, సమగ్రంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సికేఎం కాలేజ్ జంక్షన్ నుంచి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దేశాయిపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి కావడంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, అందుకే లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన వారికి పరీక్షలు చేసి చికిత్సలు అందించాలని అధికారులను ఆదేశించారు. క్షయ రోగులకు పోషణ అభియాన్ కింద అందాల్సిన ఆర్థిక సహాయాన్ని సమయానికి అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో 1263 క్షయ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 298 కేసులు నమోదైనట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల వ్యాధి తగ్గుముఖం పడుతోందని, ఇదే విధంగా కృషి చేస్తే జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చవచ్చని అన్నారు. క్షయ రోగులకు సమయానికి మందులు, అవసరమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, రాజు సురేష్, జోషి, బస్వరాజ్ కుమారస్వామి, డాక్టర్ బి. సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, క్షయ నియంత్రణ సిబ్బంది, జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మేధా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు ప్రభుత్వం :డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



లక్ష్మీదేవి పల్లి మార్చి 24 ప్రజాదర్బార్ తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభు త్వం రైతు ప్రభుత్వమని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.యా సంగి పెట్టు బడుల క్రింద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొదటి విడత 70 లక్షల మంది రైతులకు ఒక ఎకరానికి 6,000 రూపాయలు చొప్పున 3,590 కోట్ల రూపాయలు విడుదల చేయడాన్ని కొత్వాల హర్షం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా కొత్వాల మాట్లాడుతూ పంట పెట్టుబడి సాయం క్రింద తెలంగాణా ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ప్రతి సంవత్సరం రెండు విడతల్లో (ఖరీఫ్, రబి) ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున ఏడాదికి 12 వేల రూపాయలు అందజేస్తున్నదన్నారు.రైతు భరోసా క్రింద కోటిన్నర ఎకరాలకు 9 వేల కోట్లు రూపాయలు పెట్టుబడి సాయం అందించనుందనీ, మొదటి విడతగా 3,590 కోట్లు, రెండవ విడతగా 2,650 కోట్లను, మూడవ విడ తగా 2,760 కోట్లు ఏప్రిల్ నెలాఖరులో మిగతా పైకాన్ని రైతులకు అందజేయ నున్నారు.సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం మొత్తం రైతు పక్షపాతిగా పాలన సాగిస్తు న్నారన్నారు.రైతు భరోసా నిధుల విడు దల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమా ర్ గౌడ్ లకు రాష్ట్ర రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని కొత్వాల అన్నారు

# కార్పొరేట్ కాలేజీల అక్రమ అడ్మిషన్లపై ఉక్కుపాదం మోపాలి

# యూఎస్ఎఫ్ఐలో చేరిన మహబూబాబాద్ విద్యార్థి నాయకులు

హనుమకొండ(ప్రజాదర్బార్)24మార్చి: భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థి నాయకులు శాంతికుమార్, రాజు సంఘంలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి వారికి కండువా కప్పి ఆహ్వానిస్తూ, సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు విద్యార్థి ఉద్యమాలే శరణ్యమని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని, నూతన విద్యా విధానంతో పేదలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ ఆశయాలకు విరుద్ధంగా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో చూపిస్తున్న తీరును ఖండించిన ఆయన, ఇంటర్ బోర్డు నిబంధనలను బేఖాతరు చేస్తూ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు సాగిస్తున్న ముందస్తు అడ్మిషన్ల దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆఫర్ల పేరిట తల్లిదండ్రులను వంచిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల ప్రతినిధులను వెంటనే అరెస్టు చేయాలని, అక్రమ అడ్మిషన్లపై పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ నాయక్, ఆకుల మనోజ్, నాయకులు సంపత్, ప్రశాంత్, శివ, విష్ణు, మహేష్ పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల శిక్షణకు శ్రీకారం

కొందుర్గు మార్చి 24(ప్రజాదర్బార్):-కొందుర్గు మండల కేంద్రంలో వార్డు సభ్యుల కోసం నిర్వహిస్తున్న 2వ విడత శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం ఐదు రోజులపాటు కొనసాగనుంది. గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో పారదర్శకత, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు హాజరై చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి పరిపాలన, అభివృద్ధి పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అనురాధ మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామ ప్రజలతో నేరుగా సంబంధం కలిగిన ప్రజాప్రతినిధులని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వార్డు సభ్యుల ప్రధాన బాధ్యత అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ విధి విధానాలను సక్రమంగా అవగాహన చేసుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ శిక్షణలో భాగంగా గ్రామ సభల నిర్వహణ, నిధుల వినియోగం, శుభ్రత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలపై కూడా వివరంగా చర్చిస్తున్నారు. శిక్షణ ద్వారా వార్డు సభ్యులు తమ పనితీరును మెరుగుపరచుకుని ప్రజల విశ్వాసాన్ని పొందగలరని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో పాలనను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు అని అభిప్రాయపడు తున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, మరియు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# --యస్ డీ ఎఫ్ నిధులు మంజూరు

చౌదరి గూడ మార్చి 24(ప్రజాదర్బార్):-నంద్యా తాండా నుండి కాలోని తాండా వరకు 4లక్షల రూపాయలతో మట్టి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ధర్మ తాండా సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ.. ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే శంకరన్న ఆదేశాలతో జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని మా గ్రామపంచాయతీ పరిధిలోని మట్టి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసినందుకు గ్రామ పంచాయతీ ప్రజల తరపున,నా తరపున ఎమ్మెల్యే శంకరన్న గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజన్న గారికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పంచయత్ సెక్రెటరీ వెంకటయ్య, ఉ ప సర్పంచ్ పి రాజు, వార్డ్ మెంబర్ జమున బాయ్, మాజీ సర్పంచ్ తనయులు మాంగ్యా నాయక్, గోపాల్ నాయక్, శంకర్, అనిల్, నందు, శంకర్,

# పాలెంలో ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజాదర్బార్)నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగిందిఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి టీబీదినోత్సవంగా జరుపుకుంటామని తెలియజేశారు1982 మార్చి 24న జర్మన్ శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికి కారణమైన బ్యాక్టీరియాను కనుగొన్నారు ఈ గొప్ప ఆవిష్కరణను గుర్తు చేసుకునే రోజు ఇదివైద్య ఆరోగ్యశాఖ ప్రతి సంవత్సరము ఒక థీమ్ తో ముందుకెళ్లడంజరుగుతుందని క్షయ వ్యాధిని ని నిర్మూలించగలం అనే థీమ్ తో ముందుకెళ్లడం జరుగుతుందనిక్షయ ఒక సంక్రమణ వ్యాధి ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది టీబీకి గురైన వ్యక్తులలో ముఖ్యంగా కనిపించే లక్షణాలు దగ్గు జ్వరము బరువు తగ్గడం రాత్రిపూట చెమటలు పట్టడం తగ్గినప్పుడు థెమడలో రక్తం పడడం ఆయాసము ఉంటుంది సరైన చికిత్సతో క్షయ వ్యాధిని పూర్తిగా నిరమ్మాలించవచ్చునని డాక్టర్ తెలియజేశారుక్షయ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు తుమ్మినప్పుడు గాలిలోకి వచ్చే సూక్ష్మ క్రిముల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందని తెలిపారుదగ్గు రెండు వారాలకు మించి ఎక్కువగా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో క్షయ వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స పూర్తి ఉచితంగా లభిస్తుంది అని డాక్టర్ తెలియజేశారు క్షయ వ్యాధినీ ద్వేషించాలి కానీ రోగులను కాదు క్షయ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించాలి క్షయ వ్యాధి ఉన్న వారిని దూరం పెట్టకుండా వారికి సహాయం చేయాలి.

సమయానికి పరీక్షలు చేయించి చికిత్స చేయించుకోవాలి. సరైన జాగ్రత్తలు తీసుకుంటే టీబీ పూర్తిగా తగ్గుతుందని మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంది అని తెలియజేశారు టీబీ వ్యాధి సోకిన వారికి చికిత్స తో పాటుక్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం 1000 రూపాయలు జమ చేస్తుంది. అదేవిధంగా కార్పొరేటు సామాజిక బాధ్యత కింద అపోలో హాస్పిటల్ వారు నాట్కో ఫార్మసిటికల్ కంపెనీ వారు జిల్లా కలెక్టర్ గారితో ఒప్పందం చేసుకున్నారు రెండు సంస్థల వాళ్ళు ప్రతినెల క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను ఉచితంగా అందజేస్తున్నారు. వాటిని వాడడం వల్ల టీబీ వ్యాధిగ్రస్తులు తొందరగా కోలుకుంటారు అని డాక్టర్ ప్రియాంక తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్ హెల్త్ సూపర్వైజర్ గోవిందు సుజాత ఏఎన్ఎం గజవర్ధనమ్మ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఆరోగ్య శాఖ సిబ్బంది వెంకటమ్మ యాదమ్మ సంధ్యవిజయపాఠశాలప్రధానోపాధ్యాయులు మైనుద్దీన్ ఫిజికల్ డైరెక్టర్ శివ లీల ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు బోనాసి జయమ్మ విజయ లీల పార్వతి వరలక్ష్మి మరియు కొట్టాలగడ్డ గుడ్ల నర్వ ఆశా వర్కర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై కేసులు నమోదు చేయాలి

## బాధితుల సమస్యలు ఓపికగా వినాలి-విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు-నెలవారీ నేర సమీక్షా సమావేశం-ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు





మెదక్ ప్రతినిధి, మార్చి 24: ( ప్రజా దర్బార్ ) రాంగ్ రూట్ డ్రైవింగ్ వాహనదారులపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు స్పష్టం చేశారు.జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. జిల్లా పోలీసు అధికారులతో కలిసి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, మిస్సింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూ , ఎస్సీ/ఎస్టీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసు స్థితిగతులను తెలుసుకొని పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో వేగం పెంచడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేసి, త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా సున్నితమైన ఎస్సీ/ఎస్టీ కేసుల్లో నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. నేరాల నివారణలో భాగంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి రోడ్డు భద్రతను కాపాడాలని ఎస్ హెచ్ ఓ లను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని కూడా సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధుల్లో నేరాల నియంత్రణ కోసం రాత్రిపూట క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని తెలిపారు. డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి అండగా నిలవాలని సూచించారు. ప్రజల విశ్వాసం పెంపొందించేలా పోలీసులువిధులునిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, సీఐలు జార్జ్, రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, రేణుక రెడ్డి, జాన్ రెడ్డి, కృష్ణమూర్తి , జిల్లా ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# వీధిలైట్లు ఇవ్వడం లేదని బిఆర్ఎస్ కౌన్సిలర్ లో కమిషనర్ కు ఫిర్యాదు

మద్దూర్: మున్సిపాలిటీ మార్చి 24 (ప్రజా దర్బార్)మద్దూరు: మున్సిపాలిటీ పరిధిలోని, మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ కౌన్సిలర్ లో వీధిలైట్లు, ఇవ్వడం లేదని, కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ, బి ఆర్ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్లకు వీధిలైట్లు ఇవ్వకుండా, మున్సిపల్ చైర్మన్ భర్త, కాంగ్రెస్ కార్యకర్తలకు, మరియు కాంగ్రెస్ పార్టీ నుండి ఓడిపోయిన అభ్యర్థులకు వీధి లైట్లు ఇస్తున్నారని దీనిపై, పూర్తి సమాచారం, కమిషనర్ కు అడగగా చైర్మన్ ఇవ్వడం లేదని చెప్పడం జరిగింది దీనిపై వెంటనే నిర్ణయం, తీసుకొని, వెంటనే, మా వార్డులకు, వీధిలైట్లు, ఇవ్వాలని, కమిషనర్ కు,



కోరారు,కార్యక్రమంలో. కౌన్సిలర్ లో కే దినేష్ కుమార్, మున్కంపల్లి నరసింహ జె, గోపాల్, ఎండి మౌలానా, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు,

# ఉచిత కాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ బైరెడ్డి రమణారెడ్డి



హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, మార్చి 24 ( ప్రజాదర్బార్): ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ బైరెడ్డి రమణారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి రైతుల తమ పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు సుమారు 145 పశువులకు టీకాలు వేశారని తెలిపారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని రమణారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు తిరుపతి రవీందర్ కనకయ్య రైతులు పాల్గొన్నారు.

# అప్పలరావుపేటలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నెక్కొండ(ప్రజాదర్బార్)24మార్చి: మండలం అప్పలరావుపేటలో మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వై వి గణేష్ ఆకస్మికంగా పర్యటించారు. మండల ఇన్చార్జి ఎంపీడీవో గడ్డం దయాకర్ తో కలిసి గ్రామపంచాయతీ, నర్సరీ, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఆయన, నర్సరీలో మొక్కల పెంపకం, గ్రామపంచాయతీ కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమ ప్రగతి నివేదికలపై సమీక్ష నిర్వహించిన అనంతరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పంపిణీని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, భోజన నాణ్యత విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, విద్యాబోధన మెరుగుపరచడానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊడుగుల అశోక్, కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు ఏకాంబరం, కుమార్, శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్, నూరజ్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.



# జన గణనలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర : జిల్లా కలెక్టర్

హన్మకొండ ప్రజాదర్బార్ మార్చి24 జన గణన చేయడంలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో మే నెలలో చేపట్టనున్న జన గణన కార్యక్రమానికి సెన్సస్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మే నెల 11 నుండి జనగణన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన పూర్తి చేసేందుకు అదనంగా టెక్నికల్ అసిస్టెంట్లను పిలిచామని తెలిపారు. జన గణనకు సంబంధించిన అంశాల పట్ల మూడు రోజులపాటు అవగాహన కల్పించి తుది పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పరీక్ష ఆధారంగా ఎంపిక చేసిన వారిని మండలాలకు కేటాయిస్తామన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో జన గణనకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. సిఎంఎస్ఎస్ పోర్టల్ లో జన గణనకు సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేయాలి, తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. జన గణనకు సంబంధించిన అన్ని అంశాల పట్ల క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో అందించే మెటీరియల్ ను పరిశీలించాలన్నారు. జనగణన నవీకరణ( అప్డేషన్ ) జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జనగణన జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎస్ ఓ రాం దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కిమ్స్ ఆస్పత్రిలో క్షయ వ్యాధిపై అవగాహన



నార్కట్ పల్లి మార్చి 24 (ప్రజాదర్బార్) ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కట్పల్లిలోని కామినేని ఆసుపత్రిలో క్షయ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డా.రామమోహన్ మాట్లాడుతూ క్షయ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని వైద్యులు తెలిపారు. ప్రజలు అపోహలను విడిచిపెట్టి, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. రెండు వారాలకంటే ఎక్కువ కాలం దగ్గు ఉండటం, రక్తంతో దగ్గు రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, రాత్రివేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కిమ్స్ ఆసుపత్రిలో క్షయవ్యాధికి ఉచితంగా మరియు సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందని తెలియజేశారు. లక్షణాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ లూథర్, ప్రిన్సిపల్ డా. బాబా సాహెబ్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ డా. రంగారావు, పల్మోనాలజీ హెచ్ ఓ డి డా. రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆదేశాల మేరకు కోదాడ లో రోడ్డు ఆక్రమణలు తొలగింపు

ప్రజా దర్బార్ ప్రతినిధి సూర్యాపేట// సూర్యపేట జిల్లా కోదాడ// కోదాడ పట్టణంలో ఆపరేషన్ రోప్ రూపి రిమూవల్ ఆబ్జెక్టివ్ పార్కింగ్ అండ్ ఎంకరేజ్మెంట్స్ స్పెషల్ డ్రైవ్. జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి లి"ఆపరేషన్ రోప్"లి కార్యక్రమం చేపట్టడం జరిగినదని కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు కోదాడ పట్టణంలో పలు ప్రధాన రోడ్డు లలో ఉన్న ఆక్రమణలను మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చేయడం, ఆక్రమణలు, అనధికారిక పార్కింగ్ తొలగించడం, వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.




# అక్రమ 'పౌతీ'పై వేటు: మేళ్లచెర్వు డిప్యూటీ తహశీల్దార్ సస్పెన్షన్.

మేళ్లచెరువు మార్చి 24 ప్రజా దర్బార్‌రెవెన్యూ నిబంధనలకు విరుద్ధంగా, కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా అక్రమంగా పౌతీ (వారసత్వ మార్పిడి) చేసిన మేళ్లచెర్వు డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్ నాయక్ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సస్పెన్షన్ వేటు వేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, నిబంధనలు అతిక్రమించినా సహించేది లేదని ఈ చర్య ద్వారా కలెక్టర్ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. మేళ్లచెర్వు మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన సాతులూరి ఉమా భూమికి సంబంధించి వారసత్వ మార్పిడి (సక్సెషన్) ప్రక్రియలో నిబంధనలు తుంగలో తొక్కారు. కుటుంబ సభ్యులందరి అంగీకారం ఉండాలని చట్టం చెబుతున్నప్పటికీ, వారి అనుమతి లేకుండానే అక్రమంగా పౌతీ చేసినట్లు విచారణలో తేలింది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కలెక్టర్, ప్రాథమిక ఆధారాలను పరిశీలించి నాయబ్ తహశీల్దార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు, ఇలాంటి అక్రమాలకు పాల్పడటంపై ఆయన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆలయం దగ్గర అక్రమ బ్లాస్టింగ్ పై ప్రజావాణి మెట్లు ఎక్కిన గ్రామస్తులు

## గుంటి రంగస్వామి గుడి రక్షణ పైప్రజావాణి మెట్ల ఎక్కిన గ్రామస్తులు:మైనింగ్పై పై చర్యలుంటాయ.






మక్తల్ మార్చి 24 ప్రజా దర్బార్ మక్తల్ మక్తల్.గుంటి రంగ(వెంకటేశ్వరస్వామి) ఆలయ సమీపంలో చేపడుతున్న అక్రమ మైనింగ్పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సోమవారం నారాయణపేటలో అడిషనల్ కలెక్టర్ శ్రీనుకు వినతి పత్రం అందజేశారు. మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలో ప్రసిద్ధి గాంచిన గుంటి రంగస్వామి ఆలయ సమీపంలో మైనింగ్ మాఫియా గుండ్లను బ్లాస్టింగ్ చేపడు తున్నారని ఈవిషయం పై సంబంధిత అధికార్లకు గ్రామస్తుల ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని.అక్రమ మైనింగ్పై పై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులుసోమవారం నారాయణపేటలో



అడిషనల్ కలెక్టర్ శ్రీనుకు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. గుంటిరంగ స్వామి ఆలయాన్ని అనుకొని ఉన్న చిన్న గుట్టలో రాళ్ల కోసం చేపడుతున్న అక్రమ మైనింగ్ ఆలయంలో ఇప్పటికే చిన్నపాటిపగుళ్లు ఏర్పడ్డాయని, దీనితో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ప్రకృతి సిద్ధంగా వెంకటేశ్వర స్వామి ప్రతిరూపం గుండుకు ఏర్పడిందని. అనుమతులు లేకుండా కొనసాగుతున్న మైనింగ్స్ పై అధికారులు విచారణ చేపట్టిన పంచనామా నివేదికను స్తానిక తహసిల్దార్ కు ఇవ్వలేదని. అవినీతికి అలవాలమైన మైనింగ్ అధికారులు అక్రమంగా గుంటి రంగస్వామి పరిసరాలు బ్లాస్టింగ్ చేసిన వారిపై హిందువుల మనోభావాలు దెబ్బతీసేరకంగా ప్రవర్తించిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకుని ఆలయాన్ని కా పాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. కార్యక్రమంలో చింతకుంట మల్లేశ్వర్ రెడ్డి, పురు షోత్తంరావు, గడ్డమీదిగేరి శంకర్, ఆదిలింగప్ప, బాలప్ప, హెచ్.వెంకటేష్, హనుమంతు, బలరాం, గుడిసె వెంకటేష్,తప్పేటి వెంకటేష్,లింగప్ప. కాటికే హుసేన్,లింగం, రంగప్ప పాల్గొన్నారు

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి
# జిల్లాలోసమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

## ఘనంగా శ్రీ సీతారామ నవరాత్రి వసంతోత్సవాలు



అల్వాల్, మార్చి 24 (ప్రజాదర్బార్) : అల్వాల్ పట్టణ పరిది టెంపుల్ అల్వాల్ లోని హరిదాస మండపంలో మంగళవారం 75 వ శ్రీ సీతారామ వసంత నవరాత్రిత్సవంలో భాగంగా శివాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి చందనాభిషేకం, నాగావళి దళార్చన, ప్రత్యేక పూజలను బ్రహ్మశ్రీ మిరియంపల్లి వరుణ్ కుమార్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సంకీర్తన సంఘం సభ్యులు కందకట్ల సుదర్శన్ రెడ్డి, పరాంకుశం మాధవ్, వెంకట రామచంద్రరావు, చందిల్ , కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్

బాన్సువాడ : నసురుల్లాబాద్,మార్చి 24: ప్రజాదర్బార్.గ్రామీణ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా గత ప్రభుత్వ హయాంలో కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ను కెనరా బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. కెనరా బ్యాంకు ప్రధాన మహా నిర్వాహక అధికారి కల్యాణ్ ముఖర్జీతో పాటు బ్యాంకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు సహాయ ప్రధాన నిర్వాహక అధికారి, నిజామాబాద్ ప్రాంతీయ అధికారి కె. వినోద్ బాబు, జిల్లా ప్రధాన బ్యాంకు అధికారి జె. చంద్రశేఖర్, శిక్షణ సంస్థ డైరెక్టర్ కె. అమర్ సింగ్ తదితరులు హాజరుకానున్నారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.




### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....





మెదక్ ప్రతినిధి,మార్చి 24 :(ప్రజా దర్బార్ ) వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవా రం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ మందిరం లో మిషన్ భగీరథ, ఇంట్రా గ్రిడ్, గ్రిడ్ ,ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్డబ్ల్యూఎస్ గ్రామపం చాయతీ, గ్రౌండ్ వాటర్, మున్సిపల్ కమిషనర్స్, వివిధ శాఖల అధికారులతో వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పై కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకా ర్యచరణలో భాగంగా జిల్లాలోనిగ్రామాలలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుం టున్నామన్నారు .వేసవిలోజిల్లాలో ని917హ్యాబి టేషన్లలో నివసిస్తున్న 1,76,170 కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న 1485 తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని తెలిపారు. తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పకడ్బందీగా పర్యవేక్షణ జరగాలని సూచించారు. మౌలిక సదుపాయాలు బోర్ వెల్స్ మరమ్మతులు, ట్యాంకుల క్లీనింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తిన వెంటనే యుద్ధప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతిపంపులు, బోరు మోటార్లు, పైప్లైన్ మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైతే గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని సూచించారు.మిషన్ భగీరథ ద్వారా నిర్ణీత పరిమాణంలో నీరు సరఫరా అవుతోందో లేదో మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిర్ధారించుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ఈ వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య తలెత్తకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల గ్రామాలను సందర్శించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ కమిషనర్ సమిష్టిగా పని చేయాలన్నారు. జిల్లా అటవీ శాఖ వన్య ప్రాణులకు దప్పిక తీర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఎఫ్.ఓ జోజి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, మిషన్ భగీరథ ఇంట్రా గ్రిడ్ ఈ.ఈ సంపత్ కుమార్, గ్రిడ్ నాగభూషణం, సంబంధిత మున్సిపల్ కమిషన ర్స్, గ్రౌం డ్ వాటర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ‘ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం’



కొత్తగూడెం మార్చి 24 ప్రజా దర్బార్ :సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రధాన ఆసుపత్రిలో మంగళవారం (మార్చి 24, 2026) ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు టీబీ వ్యాధి లక్షణాలు మరియు నివారణా మార్గాలపై అవగాహన కల్పించారు. 1882 మార్చి 24న డాక్టర్ రాబర్ట్ కోచ్ టీబీకి కారణమయ్యే ‘మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్’ బ్యాక్టీరియాను కనుగొన్నారని, ఆ జ్ఞాపకార్థమే ప్రతి ఏటా ఈ దినోత్సవం జరుపుకుంటున్నామని వైద్యులు తెలిపారు. 2026 సంవత్సరానికి గాను “అవును! మనం టీబీని అంతం చేయగలం!” అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారు. చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ రత్నాకర్ మరియు హెల్త్ డాక్టర్ డి. లలిత మాట్లాడుతూ ఈ క్రింది లక్షణాలను గుర్తించాలని సూచించారు: రెండు వారాలకు మించి ఎడతెగని దగ్గు.,అకస్మాత్తుగా బరువు తగ్గడం.సాయంత్రం వేళల్లో జ్వరం రావడం రాత్రిపూట చెమటలు పట్టడం. “సాధారణ జలుబు లేదా దగ్గుగా భావించి అశ్రద్ధ చేయవద్దు. టీబీ ప్రాణాంతకమైనదే అయినా, క్రమం తప్పకుండా మందులు వాడితే దీనిని పూర్తిగా నయం చేయవచ్చు.” అని వైద్యులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, రోగులు మరియు ఇతర వైద్య నిపుణులు పాల్గొన్నారు.



# హాలియా మున్సిపాలిటీలో బడ్జెట్ సమావేశం

## -2025-26 సవరించిన అంచనాలు, -2026-27 ప్రతిపాదిత బడ్జెట్‌కు ఆమోదం

హాలియా (ప్రతినిధి) మార్చి24 (ప్రజాదర్బార్):- 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశం హాలియా మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఒకటి, మూడో వార్డుల కాన్సిలర్లు మినహా మిగతా వార్డుల కావున్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించి బడ్జెట్ అంచనాలను 2026-2027 సంవత్సరానికి సంబంధించిన ప్రతిపాదిత బడ్జెట్‌ను వివరంగా మున్సిపల్ కమిషనర్ సభకు సమర్పించారు.గత సంవత్సరానికి సంబంధించిన వివరాలను సభ్యులకు వివరిస్తూ, 01-04-2025 నాటికి మున్సిపాలిటీ నగదు నిల్వ రూ. 292.66 లక్షలు ఉన్నట్లు తెలిపారు. 2025-2026 సంవత్సరానికి సవరించిన ఆదాయం రూ. 308.03 లక్షలు గా ఉండగా, మొత్తం నిధులు రూ. 600.69 లక్షలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. అదే కాలంలో సవరించిన వ్యయం రూ. 308.03 లక్షలు కాగా, 31-03-2026 నాటికి రూ. 292.66 లక్షలు నిల్వగా ఉండనున్నట్లు సభ్యులకు తెలియజేశారు. ఈ విధంగా గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం-వ్యయాలు సమతుల్యంగా నిర్వహించబడినట్లు వివరించారు. తదుపరి, 01-04-2026 నాటికి ప్రారంభ నగదు నిల్వ రూ. 292.66 లక్షలు గా అం చనా వేయబడింది. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత ఆదాయం రూ. 357.03 లక్షలు కాగా, మొత్తం బడ్జెట్ రూ. 649.69 లక్షలు గా ప్రతిపాదించబడింది. అదే విధంగా ప్రతిపాదిత వ్యయం రూ. 357.03 లక్షలు గా ఉండగా, 31-03-2027 నాటికి రూ. 292.66 లక్షలు మిగులు నిల్వగా ఉండనున్నట్లు తెలిపారు. అదేవిదంగా 2026-2027 సంవత్సరానికి క్యాపిటల్ ఖాతాలో రూ. 2790.53 లక్షల ఆదాయం/వ్యయాలు ప్రతిపాదిం చబడినవి. డిపాజిట్లు, అప్పుల కింద రూ. 48.00 లక్షలు గా చూపబడింది . ఈ బడ్జెట్‌లో పట్టణ అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధి, పచ్చదనం, ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడినట్లు తెలిపారు. పురపాలక సంఘం చట్టం, 2019 లోని సెక్షన్ 107, 108 ప్రకారం, 2025-2026 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలు,




2026-2027 సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్ అంచనాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించి ప్రభుత్వానికి పంపించేందుకు నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజా సౌకర్యాల విస్తర ణకు ప్రాధాన్యతనిస్తూ సమగ్ర బడ్జెట్ రూపొందిం చబడిందని అని తెలిపారు. ఈ సమావేశం వార్డు కావు న్సిల్ సభ్యులు , హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి తమ సూచనలు జేయగా, కమిషనర్ బడ్జెట్ అమలులో సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపా రు.బడ్జెట్ సమావేశం సానుకూల వాతావరణంలో ముగిసింది.

# ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల తీవ్ర తనిఖీ ..!

## - కృత్రిమ రంగులతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారా?

**కామారెడ్డి, మార్చి 24: ( ప్రజా దర్బార్ ప్రతినిధి )** :కామారెడ్డి పట్టణ హృదయ ంలోని బస్టాండ్ సమీపంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పరిశుభ్రతను మరచి, ఆరోగ్యానికి మహా ప్రమా దకరమైన కృత్రిమ రంగులతో ప్రజలను మోసం చేస్తున్నారని పక్క సమాచారం మేరకు మంగళవారం ఫుడ్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ బి.శిరిష్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి.విక్రమ్‌ల నేతృత్వంలో ఈ సెంటర్లపై తీవ్రంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. కిచెన్‌లలో గార్బేజీ సర్దుకున్న పరిస్థితులు, ఆహార పదార్థాల్లో అధిక మోతాదులో కృత్రిమ రంగుల వాడకం కనుక్కున్నారు.ఈ లోపాలపై హోటల్ యజమానులకు తక్షణమే నోటీసులు జారీ చేసి, మరింత చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కృత్రిమ రంగులు శరీరంలోకి చేరతే క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు తప్పవు. ప్రజలు ఇలాంటి ఆహారం నుంచి దూరంగా ఉండాలి" అంటూ అధికారులు స్పష్టం చేప్పారు. ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ఈ తనిఖీలను రెగ్యులర్‌గా చేపడుతూ, పట్టణంలో ఆహార ప్రమాణాలను మెరుగుపరచాలన్నారు.ఈ ఘటనతో బస్టాండ్ ప్రాంతంలోని ఫాస్ట్‌ఫుడ్ షాపుల యజమానులు అలర్ట్ అయ్యారు. ప్రజలు ఇప్పుడు




జాగ్రత్తగా ఉంటూ, పరిశుభ్రతా ముద్రలు, లైసెన్స్‌లు చూసి మాత్రమే ఆహారం కొనాలని అధికారులు సూచించారు. జిల్లాలో మరిన్ని తనిఖీ లు జరగనున్నాయని సమాచారం.

# పదోన్నతి పొందిన మహ్మద్ అబ్దుల్ సలీమ్‌కు ఘన సన్మానం

**శామీర్ పెట, మార్చి 24 (ప్రజా దర్బార్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అబ్దుల్ సలీమ్ గారు పదోన్నతి పొంది అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా నియమితులై, మహబూబ్‌నగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి బదిలీ అవుతున్న సందర్భంగా ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరీ గారు సలీమ్ గారికి శాలువా కప్పి సత్కరించి, శాఖ అభివృద్ధికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

దండేపల్లి, మార్చి 24 (ప్రజా దర్బార్) : చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని లక్సెట్టిపేట ఎక్సైజ్ ఎస్సై ఎం.వెంకటేశ్ సూచించారు. మంగళవారం దండేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సునిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉద్యోగం సాధించాలని,లక్ష్యంతో ముందుకు సాగితే సాధ్యం కానిది లేదన్నారు.మహనీయులను అదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వర్ నాయక్,మాజీ ఎంపీటీసి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంగర్స్ రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు

# సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా- మంగళవారం కలెక్టర్ కార్యాలయ బీసీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి జానకి తో కలిసి జిల్లా అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహణ**

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) జిల్లాలోని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ విసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డి జానకితో పాటు ఇతర జిల్లా అధికారులతో సమావేశమై ఎస్సీ ఎస్టీ కేసుల పురోగతి, సంక్షేమ చర్యలపై సమీక్షించారు. సమావేశం లో మొదట గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్య నివేదికపై చర్చించారు. సమావేశంలో 2019 నుండి 2026 వరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై నమోదైన కేసులు, బాధితులకు పరిహారం చెల్లింపు, పెండింగ్ కేసులపై చర్చించారు,. జిల్లాలో 2019 నుండి 2026 వరకు 380 కేసులలో 224 కేసుల్లో 38 కోట్ల 33 లక్షల 7500 బాధితులకు పరిహారం అందించినట్లు తెలిపారు. 156 కేసులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు వివరించారు. బడ్జెట్ కు ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి నెల చివరన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం పై అధికారులు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు ముందుగా సమాచారం అందించాలని సభ్యులు కోరగా జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సభ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో లక్ష్మీ నగర్ సర్వే నంబర్ 247, 250 ఎస్సీ కార్పొరేషన్కు కేటాయించిన 5 ఎకరాల 3 గుంటల భూమి లో ఆక్రమణలు చేస్తూ భవనాలు నిర్వహిస్తున్నారని, వాటిని తొలగించాలని కోరారు. గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన మేరకు కలెక్టర్ ఆర్డిఓ లు సందర్శించినట్లు తర్వాత సర్వే చేసి ఖాళీ స్థలంలో హద్దులు నిర్ణయించినట్లు ఆర్డీవో అధికారులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కోర్టు కేసులు ఉంటే కేసు పురోగతి, స్థలం పరిశీలించి రిపోర్ట్ చేయాలని ఆర్డీవో ను ఆదేశించారు. గ్రామాలలో చెరువుల్లో మత్స్య సొసైటీలు ఏర్పాటు చేసినప్పుడు 5% ఎస్సీ ఎస్టీలకు సభ్యత్వం కల్పించాలని, మత్స్య శాఖ అధికారులు కల్పించడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మత్స్యశాఖ అధికారి పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. మరో సభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు చెప్పులు లేవని తెలుపగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత మాట్లాడుతూ




ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు షూస్ చెప్పులు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో స్పందిస్తూ సభ్యులు ప్రస్తావించిన పాఠశాలల్లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా షూస్ చెప్పులు పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ పోలీసు శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో సత్వరం స్పందించి చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ, అదనపు ఎస్పి రత్నం, డి ఎస్ పి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ నవీన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని డి సునీత, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ యాదయ్య, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శత్రు నాయక్, బీసీ అభివృద్ధి అధికారిని ఇందిర, ఎల్డీఎం చంద్రశేఖర్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కే లక్ష్మణ్, రవీంద్రబాబు, చంద్రశేఖర్, బాలయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

(ప్రజాదర్బార్ /మహబూబునగర్)స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం వివిధ శాఖల అధికారులతో ఎబెక్స్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలుపై ఆయన ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి మండలాలలో క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఎంపీడీవోలను సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఎంపీడీవోలు ఏటీఎంలు ఏపీవోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకటరెడ్డి, డిపిఓ పిడి హౌసింగ్ ఉపేందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ నరసింహులు హాజరయ్యారు.



## దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ




(ప్రజాదర్బార్/ మహబూబునగర్)రెవెన్యూ అదనపు కలెక్టర్ జే యల్ బి హరిప్రియ మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై దివ్యాంగుల సంక్షేమ సంఘాల కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగుల సమస్యలు ఫిర్యాదులను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దివ్యాంగులకు అందించే సేవలు సక్రమంగా అందించాలని అన్నారు. యు డి ఐ డి కార్డులలో పేర్లు తప్పులను సవరించి వారికి అందే పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలను అందించాలని అన్నారు. దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ల కేటాయింపులలో ఐదు శాతం రిజర్వేషన్ను పాటించాలని, అలాగే జిల్లా కేంద్రంలో దివ్యాంగుల సమావేశం నిర్వహించుకునేందుకు ఒక భవనానికి సంబంధించిన ప్రతిపాదనను కూడా పరిశీలిస్తామని ఆమె అన్నారు. దివ్యాంగులకు సంబంధించిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని డి.ఆర్.డి.ఓ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు అలాగే కార్యక్రమాలను గూర్చి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరిన వేగం పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం యాదయ్య, జిల్లా వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా క్రైమ్ బ్రాంచ్ డిఎస్పి వెంకటరమణ రెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘ సభ్యులు ఏ .నరేందర్, టి. వెంకటేష్, టి .మధుబాబు, వై .శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ను కలసిన

# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

(ప్రజాదర్బార్ / హైదరాబాద్)దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ మంగళవారం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల లోక భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ పిలుపు మేరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఆయనను కలిసి పూలమాలలు పుష్పగుచ్ఛం శాలువా తో సన్మానించారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులను గురించి గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తెలంగాణ వ్యాప్తంగా పునరాభివృద్ధి చెందిన చెందుతున్న రైల్వే స్టేషన్లు, కొత్త రైల్వే లైన్లు, విద్యుదీకరణ, కాజీపేట లో నిర్మాణంలో ఉన్న కోచ్ తయారీ యూనిట్ తదితర అన్ని అంశాలను సవివరంగా తెలిపారు.



## నవోదయ ప్రవేశ పరీక్షలు మహబూబ్ నగర్ విద్యార్థుల ప్రతిభ

## ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఎండి ఫిరోజ్

(ప్రజాదర్బార్ /మహబూబునగర్)నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశ్ల పరీక్షల్లో మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పరీక్షల్లో ఎండి ఫెరోజ్ 100 కి 100 మార్కులు సాధించి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకున్నారు. అలాగే ఆర్ నిఖిల్ ఓవరాల్ ఏడవ ర్యాంకును, అవినాష్ ఓవరాల్ 66వ ర్యాంకును సాధించి జిల్లాకు గుర్తింపు తెచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాను విద్యార్థులు కలిసి తమ విజయాన్ని పంచుకున్నారు. విద్యార్థుల ప్రతివను కలెక్టర్ అభినందించి,వారి తల్లిదండ్రులు అలాగే గురువుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నవోదయ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ కళా వెంకటరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మా సర్వే నెంబర్ లో కర్రి వెంకటేష్ పేరు తొలగించండి

### మాకు తెలియకుండా మా నెంబర్ లో పట్టాలు చేసుకున్నాడు

### తహసీల్దార్ కార్యాలయంలో అబ్బుగూడెం ఉపసర్పంచ్ పై ఫిర్యాదు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 24,(ప్రజాదర్బార్ ) తమ భూమి సర్వే నెంబర్ లో తమకు తెలియకుండా అన్యాయంగా అబ్బుగూడెం ఉపసర్పంచ్ అయిన కర్రీ వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పట్టాదారు పాస్ బుక్కులను చేయించుకున్నాడని మంగళవారం ఆ భూమి పట్టాదారులైనటువంటి అబ్బుగూడెం గ్రామానికి చెందిన చిలుకూరి హైమావతి తాసిల్దార్ వారి కార్యాల యంలో ఫిర్యాదు చేశారు ఇప్పటికే ఆయన ప్రభుత్వ భూమిని ఓవైపు ప్రభుత్వాన్ని అలానే అధికారులను మోసం చేసి పట్టాదారు పాసు బుక్కులుగా చేయించు కున్నాడని ఆరోపణలు వెల్లువెత్తు తున్న నేపథ్యంలో మంగళవారం ఈ ఫిర్యాదుదారుల ఫి ర్యాదుతో అది మరింత మండలంలో చర్చ నియాంశమైంది.ప్రజలకు మేలు చేస్తాడన్న నమ్మకంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నుకుంటే ఇలాంటి పనుల చేసేది అంటూ అతనిపై విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. అయినప్పటికీ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మాత్రం నిమ్మకు నీరేత్తనట్లుగా వ్యవహరిస్తుండటంతో అధికారుల ప్రమేయం దీనిలో ఉందనే వాదనకు మరింత బలం చేకూరుతుంది.ఏది యామైనా ప్రభుత్వ ఆస్తులను,భూము లను రక్షించాలని అధికారులే ఫిర్యాదులు సైతం ఇచ్చి కార్యాలయాలకు ప్రదక్షిణలు చేసినా కూడా అధికారుల స్పందించకపో వడంతో తమకిక ఉన్నతాధికారులే దిక్కు అని గ్రామ స్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి ఎస్సై వెంకట్ రెడ్డి



పజాదర్బార్/ తిరుమలగిరి మార్చి 24 సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో వాహనాల తనిఖీ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా మద్యం మత్తు డ్రైవింగ్, పిల్లల డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డాక్యుమెంట్స్ లేకపోవడం, అధిక వేగము,సామర్థ్యానికి మించిన రవాణా అంశాలపై తనిఖీలు నిర్వహించడం జరిగిందని, తనిఖీలలో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనా లు నడుపుతున్న వాహనాలపై జరిమానా విధించడం సరైన అనుమతి పత్రాలు లేని వాహనా లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.వాహనదా రులు ప్రయాణ సమయంలో నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే ప్రమాదాలను నివారించవచ్చునని తెలియజేశారు.

## రోబోటిక్ శస్త్రచికిత్స విస్తరణకు క్వాలిటీ కేర్- ఇంట్యూటివ్ ఒప్పందం

హైదరాబాద్, మార్చి 24 (ప్రజా దర్బార్) : ఆధునిక వైద్య సేవలను దేశ వ్యాప్తంగా విస్తరించే దిశగా, ప్రముఖ ఆరోగ్య సేవా సంస్థ క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్, మినిమల్లీ ఇన్వాసివ్ కేర్‌లో ప్రపంచ స్థాయి టెక్నాలజీ సంస్థ ఇంట్యూటివ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంట్యూటివ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ రోహిత్ మహజన్ తో కలసి అయన మాట్లాడుతూ ముఖ్యంగా టైర్ 2, టైర్ 3 నగరాల్లోని రోగులకు ఈ అధునాతన చికిత్స అందుబాటులోకి తీసుకు రావడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా సర్జన్లు వైద్య బృందాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు, నిరంతర సాంకేతిక మద్దతు అందించి వారి వైద్య సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా కేర్ హాస్పిటల్స్, కిమ్స్ హెల్త్, ఎవర్‌కేర్ హాస్పిటల్స్ నెట్‌వర్క్‌లో రోబోటిక్ సహాయంతో చేసే శస్త్రచికిత్స సేవలను దశలవారీగా విస్తరించనున్నారని తెలిపారు.

